కలెక్టర్‌ను కలిసిన ఆదివాసీ నాయకులు

నార్నూర్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : గాదిగూడ మండల ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 19వ తేదీన గోండ్వానా రియసెంటర్ ఏర్పాటు చేసినరక్తదాన శిబిరానికి తప్పకుండా వస్తాను అనిజిల్లా కలె క్టర్ రాజార్షిషా హామీ ఇచ్చినట్లు ఆదివాసీ నాయకులు తెలిపారు. ఉమ్మడి నార్నూర్ మండల ఆదివాసీ గోండ్వానా రాయిసెంటర్ నాయకులు శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో కలసి ఆదివాసులు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం ఆహ్వానపత్రిక అం దజేశారు.



అభయారణ్యంలో పులి అలజడి!

- తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి పులుల వలస
- శీతాకాల సీజన్ మొదలు కావడంతో పెరిగిన సంచారం
- వ్యవసాయ పనులకు వెళ్లేందుకు జంకుతున్న రైతులు
- భయాందోళనలో జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు

జిల్లా అడవుల్లో పులుల సంచారం అలజడి రేపుతోంది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా అభయారణ్యం నుంచి పెన్ గంగా నది తీరం దాటి జిల్లా అడవుల్లోకి పులులు వలస వస్తున్నాయి. అకస్మాత్తుగా పులి ఎదురు పడ దంతో మారుమూల గ్రామాల ప్రజలు భయాందోళ నకు గురవుతున్నారు. గత పక్షం రోజులుగా సరిహ ద్దు మండలాలైనా బోథ్, నేరడిగొండ, భీంపూర్ మండలాల్లో మూడు పులులు సంచరిస్తు న్నట్లు అటవీ శాఖాధికారులు గుర్తించారు.

ఆదిలాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పులుల సంచారం పెరుగుతుఒంది. తాజాగా నేరడిగొండ మండల సమీపంలోని అడవుల్లో రోడ్డును దాటుతుండగా పులిని అతి సమీపం నుంచి చూశామంటూ స్థానికులు చెబుతున్నా రు. అటవి సమీప ప్రాంతంలోని మారుమూల గ్రామాల ప్రజలు పులి కదలికలతో భయాందోళనకు గురవుతున్నారు. అటవి శాఖాధికారులు పులి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పులిని ట్రాప్ చేసి అడవుల్లోకి తిరిగి పంపించేందుకు ప్రయత్నా లు చేస్తున్నారు. సరిహద్దు అడవుల్లో బేస్ క్యాంపు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నా రు. అలాగే సీసీ కెమెరాలతో పాటు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పులిజాడను కనిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

జతకట్టేందుకే సంచారం

ప్రతీయేటా శీతాకాల సీజన్ ప్రారంభంకావడంతో జిల్లా అడవుల్లో పులుల సం చారం కనిపిస్తోంది. శీతాకాలంలో పులులు జతకట్టేందుకు సరైన సమయం కావ డంతో ఎక్కువగా సంచరిస్తుంటాయని అటవి శాఖాధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే పులులు స్థానికుల కంట పడుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరుగక పోయిన అక్కడక్కడ పశువులపై దాడులు చే సి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. రోజుకు సుమారుగా 50 కి.మీల వరకు పులి సంచరిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సమయంలో పులులు చురు కుగా ఉంటాయని వాటి కంట పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తు న్నారు. అయితే అటవి పరిసర ప్రాంతాల్లోని రైతులు అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు చుట్టు కంచెను ఏర్పాటు చేసి విద్యుత్‌ను సరఫరా చేస్తారు. దీంతో పులులు సంచరిస్తున్న క్రమంలో మృత్యువాత పడే ప్రమాదం ఉంటుంది. గతంలో ఇంద్రవెల్లి మండలంలో విద్యుత్ తీగల భారీన పడి పులి మృ త్యువాత పడిన దాఖలాలు ఉన్నాయి. సరైన ఆహారం, ఆవాసం కల్పించక పోవడం తోనే అడవుల నుంచి పులులు జనవాసాల్లోకి వస్తున్నాయన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.


జిల్లా అడవుల్లో పులి (ఫైల్)

భయం భయంగానే..

అటవి సమీప ప్రాంతాల్లో ఉన్న రైతులు భయం భయంగానే పంట పొలాల్లో సాగు పనులు చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి ఏరే పనులు ఊపందుకున్నాయి. కాని పులి భయంతో సాగుపనులకు వెళ్లేందుకు రైతులు వెనుకాడుతున్నారు. పత్తి, కంది పంటలు ఏపుగా పెరిగి ఉండడంతో దాని చాటుగా ఏముందో తెలియని పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. ఒకవేళ

(...మిగతా 6వ పేజీలో)

రక్షణ చర్యలు తీసుకుంటున్నాం..

• ప్రశాంత్ బాజీరావ్ పటేల్ (డీఎఫ్ఓ, ఆదిలాబాద్)

జిల్లా సరిహద్దుల్లోని తిప్పేశ్వర్, తడోబా అడవుల నుంచి పులులు వలస వస్తున్నాయి. ఇప్పటివరకు 3పులులు ఉమ్మడి జిల్లాలో సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. అటవి సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సూచి స్తున్నాం. పులిని తిరిగి అభయారణ్యంలోకి పంపించేందుకు చర్యలు చేపడు తున్నాం. ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి రక్షణ చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో సంచరిస్తున్న పులి మగపులిగా గుర్తించాం. ముఖ్యంగా మహారాష్ట్ర లోని కిన్వట్ అడవులనుంచి బోథ్, నేరడిగొండ అడవుల్లోకి పులులసంచారం పెరుగుతుంది. ఆప్రాంతాలపై దృష్టి పెట్టాం.



ఇటీవల జిల్లాలోని నేరడిగొండ మండలంలో రోడ్డును దాటుతూ కనిపించిన పెద్దపులి

గిరిజనుల అభివృద్ధికి కృషి

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్


గిరిజన మహిళలకు పథకాలు అందిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు


నృత్యం చేస్తున్న బాలికలు

ఉట్నూర్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : గిరి జనుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఖానా పూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. ఆదివాసీ గిరిజన వీరుడు బీర్సా ముండ 150వ జయంతి పురస్కార కార్య క్రమంలో ఖానా పూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ మాట్లాడుతూ కేంద్ర పథకాలు, రాష్ట్ర పథకాలు చేపడుతు నిధులు మంజూరు చేస్తున్నా మా రుమూలపల్లెలకు రోడ్డు నిర్మించడానికి, త్రీఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించడానికి అటవీశాఖ అడ్డంకులు పెరిగి పోవడం వల్ల నిధులు ఉన్న అభివృద్ధి చేయలేక పోతున్నామని విచారం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేస్తున్న క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. పీఎంజన్‌మన్ కార్యక్రమం ద్వారా మంజూరు చేసిన పథకాలు కూడా నత్తనడకనా సాగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎన్ని నిధులు ఇచ్చినా అటవి శాఖ అనుమతులు లభించకపోతే వృథా అన్నా రు. బీర్సాముండా, రాంజీగోండు, కొమురంభీంల స్పూర్తితో యువత మహిళలు అభివృద్ధి చెందా లన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా, సబ్ కలెక్టర్‌యువరాజ్ మర్మాట్, ఇన్‌చార్జీ డీడీ జాదవ్‌వసంతరావు, ఏపీఓ పీవీటీజీ మేస్రం మనోహర్ల ఆధ్వర్యంలో పీవీటీజీ మహిళలకు కొత్త ఆధార్ కార్డులతో పాటు, పలు సంక్షేమ కార్యక్రమాల స్కీమ్‌లు అందించారు. విద్యార్థి నుల నాట్యం అలరించింది. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ నరేం దర్, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కుడిమెత మనోహర్, జీసీసీ డీఎం రామ నాథం, జేడీఎం నాగభూషణం, ఏటీడీఓ క్రాంతి కుమార్‌లున్నారు.

• గిరిజనుల కోసం మరో పథకం


ప్రధాని ప్రసంగం వింటున్న ఎమ్మెల్యే ,అధికారులు

ఉట్నూర్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దర్తీ అబజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బిహార్ రాష్ట్రంలోని జుమిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్చువల్ పద్ధతిలో కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. దానిని ఆదివాసీ గిరిజన వీరుడు బీర్సాముండ 150వ జయం తి పురస్కార కార్యక్రమంలో వీక్షించారు. ముందుగా రూ.150 నాణాన్ని విడుదల చేశారు. అనంతరం జరి గిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నివాస ప్రాంతాల్లోని గిరిజనులకు రహదారులు నీళ్ల ఆరోగ్యం టెలికం విద్యుత్, గృహ నిర్మాణం వంట కనీస సౌకర్యాలు కల్పించడం జరు గుతుం దన్నారు.

బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకోవాలి

• ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, నవం బరు 15 (ఆంధ్రజ్యోతి) : ఆది లాబాద్ వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి శుక్రవా రం ఎస్టీయూ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిర్సా ముం డా చిన్నవయసులోనే మర ణించారని, ఆయన ఆది వాసీల కోసం అనేక పోరాటా లు చేశారని గుర్తు చేశారు. ఆయన పోరాట పటిమ స్ఫూర్తి ని, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు ఆద ర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నేతలపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే

రాష్ట్రంలో విద్యార్థులపై రోజు రోజుకి దాడు లు పెరుగుతున్నాయని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. విద్యార్థి సంఘం నాయకులుగా ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీలో జరిగిన ఘటనలో ప్రశ్నించడానికి వెళ్లి న ఏబీవీపీ నాయకులపై అక్కడి సిబ్బంది దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని ఆరోపించారు. విద్యార్థిమృతిపై పూర్తి స్థాయిలో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్తీక పౌర్ణమి సంద ర్భం గా ఆదిలాబాద్‌లోని శ్రీ గోపాలకృష్ణ మఠంలో నిర్వహించిన కాగడ హారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు కార్తీకపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. హిందు వులంతా ఏకతాటిపై ఉంటూ ధర్మాన్ని కాపా డుకుంటూ ముందుకు సాగాలన్నారు. కార్యక్ర మంలో బీజేపీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొ న్నారు.

జింకను ఢీకొట్టిన వాహనం

• అటవీ అధికారులకు అప్పగించిన ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్

ఉట్నూర్, నవంబరు15 (ఆంధ్ర జ్యోతి) : గుర్తుతెలియని వాహనం అడవిలో జింకను ఢీ కొట్టి వెళ్లి పోగా ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ఆ జింకను అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. శుక్రవారం ఆదిలా బాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సుడ్రైవర్ సోహెల్, కండక్టర్ ఆర్ఎస్ రెడ్డిలు గండి పోచమ్మ ప్రాంతంలో రోడ్డు పై పడి ఉన్న జింకను చూసి దాన్ని తీసుకొని ఉడుంపూర్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అనితకు అప్పగిం చారు. ఆర్టీసీ ఉద్యోగులను అటవీ శాఖ అధికారులతో పాటు ప్రయా ణికులు అభినందించారు.


జింకనుఅధికారులకు అప్పగిస్తున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

సిరికొండ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : అక్ర మంగా టేకుకలప రవా ణా చేస్తున్న ఓ వాహ నాన్ని టాస్క్‌ఫోర్స్ అధి కారులు పట్టుకున్నారు. సిరిచెల్మ అటవీ క్షేత్రా ధికారి నాగస్వామి తెలి పిన వివరాల ప్రకారం... అక్రమంగా టేకు కలపను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు సిరిచెల్మ, ఇంద్రవెల్లి రేంజ్ పరిధిలో తనిఖీలు చేపట్టారు. సిరికొండ మండల కేంద్రానికి చెందిన షేక్ యూసుఫ్, షేక్ఇమ్రాన్, షేక్ ఫయ్యూమ్‌లు, తాంసీ మండలంలోని గోట్కురీ గ్రామానికి చెం దిన కాయేర్‌కర్ వామన్‌లు ఓ ఆటోలో తాంసి మండలంలోని గోట్కు రీ గ్రామానికి 6 టేకు దుంగలను అక్రమంగా తరలిస్తుండగా శుక్ర వారం తెల్లవారుజామున రాంపూర్ గ్రామస మీపంలో టాస్క్‌ఫోర్స్ అధికా రులు పట్టుకు న్నారు. అట్టి కలప విలువ దాదా పు 60 వేలు ఉంటుందని తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తు న్నామని వారు తెలిపారు. ఇందులో షేక్ యూసుఫ్ అనే వ్యక్తి పట్టుబ డగా, మిగతా ముగ్గురు పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు. తనిఖీల్లో ఎఫ్ఆర్వో జి.శ్రీని వాస్ రెడ్డి, డీఆర్వో కవిత, బీట్ ఆఫీ సర్‌లు శ్యామ్‌సుందర్, సజన్‌లాల్, సాయి, తదితరు లున్నారని తెలిపారు.


రాంపూర్ గ్రామసమీపంలో పట్టుకున్న కలపతో టాస్క్‌ఫోర్స్ అధికారులు

స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ

ఉట్నూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువత కు స్కిల్‌అకాడమీ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఇవ్వనున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఒక ప్రకటనలో తెలిపా రు. ఎన్ఎస్ఐసీ హైదరాబాద్‌లో ఈఎస్ఎస్‌సీఐ, ఎల్బీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యం లో మూడునెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని, శిక్షణ కాలంలో వస్తువుతోపాటు ఉచి త భోజనం టోల్‌కిట్స్, స్టడీ మెటీరియల్స్ ఇవ్వ డం జరుగుతుందన్నారు.

గ్యాస్‌చార్జింగ్‌కు 15 రోజుల శిక్షణ, ఎయిర్ కండిషనర్ ఇన్‌స్టలేషన్, ప్యూరిఫైయర్ నిర్వ హణ, మరమ్మతులు శిక్షణ 30 రోజులు, రిఫ్రిజి రేటర్ వాషింగ్‌మిషన్ డిష్ వాషర్, ఎయిర్ కం డిషనర్ రిపేర్ ఇన్‌స్టలేషన్ గ్యాస్ చార్జింగ్ శిక్షణ మూడునెలలు, ఎల్‌టీవీ, ఓలెడ్ మానిటరీ, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫైయర్, వాషింగ్ మిషన్ రిఫ్రిజిరేటర్ మరమ్మతులు ఇలాంటి శిక్షణలో మూడునెలల పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు. పదోత రగతి నుంచి ఇంట ర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పూర్తిచేసిన వారు తమ సర్టిఫి కెట్లతో ఈ నెల 16 నుంచి 25 వరకు ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 6281667501, 9666748105, 9493535052ల లో సంప్రదించాలన్నారు.

గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటును అడ్డుకోవద్దు


ఆదివాసీ పెద్దలకు నచ్చజెబుతున్న ఎస్సై దుబ్బాక సునీల్

ఇంద్రవెల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాం త ప్రజల సౌలభ్యం కోసం ముత్నూర్ గ్రా మంలో ఏర్పాటు చేస్తున్న గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటును అడ్డుకుంటే ఊరు కోమ ని గ్రామస్తులు తేల్చిచెప్పారు. పరిసర ప్రాం తంలో గల గ్రామాల ప్రజలు శుక్రవారం ముత్నూర్ గ్రామంలో మార్కెట్ బంద్ చేసి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై దుబ్బాక సునీల్ వెంటనే ముత్నూర్ గ్రామానికి చేరుకుని ఆదివాసీ పెద్దలతో మా ట్లాడి నచ్చజెప్పడంతో శాంతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్నూ ర్‌లో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్‌ను అడ్డుకోవడా నికి ప్రయత్నం చేయడం సరికా దన్నారు. వారి సౌలభ్యం, స్వార్థం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బంది పెట్టే విధం గా వ్యవహరించడం సరికాద న్నారు. గత జనవరి 19న ముత్నూర్, కేస్లాపూర్ గ్రామ స్తుల ఆధ్వర్యంలో ముత్నూర్ గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని తెలంగాణ బ్యాంకు రాష్ట్ర ఛైర్మన్ శోభారాణిని కలిసి విన్నవించడం జరిగిం దని, దీంతో ముత్నూర్ గ్రామంలో తెలం గాణ గ్రామీణ బ్యాంకు ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయన్నారు. కాని బ్యాంకు ఏర్పా టు విషయంలో కొంత మంది స్వార్థ రాజ కీయాల కోసం అడ్డుకోవడం సరికాదన్నారు. బ్యాంకు ఏర్పాటును అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ముత్నూర్ గ్రామ పటేల్, హెరేకుమ్ర జంగు పటేల్, ఆదివాసీ పెద్దలు సిడాం భీంరావు, మెస్రం వెంకట్ రావు, ఆర్క ఖమ్ము, కొట్నాక్ బారిక్‌రావులున్నారు.

మహారాష్ట్రలోనూ తెలంగాణ పథకాల అమలు

• ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హన్మంత్‌రావు


మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వీహెచ్

ఆదిలాబాద్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల మాదిరిగానే మహారాష్ట్రలోనూ అమలు చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హన్మంత్‌రావు అన్నారు. శుక్రవారం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా దిగ్రస్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రెకు మద్దతుగా వీహెచ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి మాణిక్‌రావ్‌ఠాక్రెను గెలిపిస్తే యవత్‌మాల్ జిల్లా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మహావికాస్ అఘాడి కూ టమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ కూటమి గెలిస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఆదిలాబాద్ జిల్లా నేతలు సాజిద్‌ఖాన్, మీనాజ్‌బాయ్, మోతీరాం, మునీర్ తదితరులున్నారు.

హాస్టల్ రికార్డులు సక్రమంగా నిర్వహించండి

• ఏబీసీడీవో సునీత


బీసీ హాస్టల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఏబీసీడీవో

బోథ్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : హాస్టల్‌లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని ఏబీసీడీవో సునీత పేర్కొన్నారు. శుక్ర వారం మండలంలోని కౌటా(బీ)లోని బీసీ సంక్షే మ శాఖ హాస్టల్‌లోని రికా ర్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించడంతో పాటు విద్యార్థులకు అందుతున్న భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల మెడికల్ క్యాంప్‌లను నిర్వహి స్తున్నారా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మంజూరైన బిల్లులకు సంబంధించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పిల్లలకు డ్రెస్సు లు ఇతర బిల్లులు అందుతున్నాయా లేదా అనే విషయం విద్యార్థుల నుంచి సమా చారాన్ని సేకరించారు. మరో వైపు హాస్టల్‌లో కొత్తగా అమలైన మెనూ ఏర్పాటు చేయాలని, ఎవరైనా అధికారులు వస్తే మెనూ విషయాన్ని చూసి విద్యార్థులను అడిగి తెలుసుకుంటారన్నారు. సీసీ కెమెరాలు పని చేయడం లేదని గతంలో సక్ర మంగానే పనిచేసిన ఇప్పుడు ఎందుకు పని చేయ కుండా ఉన్నాయని సిబ్బందిని అడిగారు. హాస్టల్‌కు సరఫరా అవుతున్న స్టాక్‌బుక్ లేదని చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : జాతీయ గ్రంథా లయ వారోత్సవాల సందర్భంగా ఆది లాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాల యం లో శుక్రవారం పుస్తకప్రదర్శన నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఎం ఈఓ సోమయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సం దర్భంగా పుస్తకప్రదర్శనకు విశేష స్పందన లభించింది. పుస్తకాల ద్వారా విజ్ఞానంతో పాటు చరిత్రను తెలుసుకోవచ్చని, పఠనాశక్తిని పెం పొందించవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో గ్రంథాలయ సిబ్బంది ఎస్.కి రణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



గోపాల కృష్ణమఠం వద్ద వెలిగించిన దీపాలు



కాగడ హారతి ఇస్తున్న మహిళలు



ఉట్నూర్‌లోని హనుమాన్ మందిరంలో కార్తిక దీపాలు

భక్తి శ్రద్ధలతో దీపోత్సవం

● ఘనంగా కార్తికపౌర్ణమి పూజలు

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండురోజులుగా జిల్లా కేంద్రంలోని ఆలయాల్లో ప్రత్యేక విద్యుత్ కాంతులతో నిర్వాహకులు అలం కరించగా శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా స్థానిక గోపాల కృష్ణమఠం వద్ద పెద్దఎత్తున కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచే దీపాలను పెద్దఎత్తున పేర్చడంతో దీపాలంకరణ ఎంతగానో కన్నుల విందు చేసింది. శ్రీగోపాలకృష్ణ మఠంలో నిర్వహించిన కాగడ హారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయలశంకర్ సతీమణి ఉమాతో పాల్గొన్నారు.

ఉట్నూర్ : ఉట్నూర్ ఏజెన్సీలో శుక్రవారం కార్తిక పౌర్ణ మి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. హనుమాన్ మందిరంలో పూజారి బాలాజి దుబే ఆధ్వర్యంలో పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్తిక పురాణం కథను భక్తులకు వివరించారు.

తలమడుగు: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో నెల రోజుల పాటు గ్రామస్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నేరేళ్ళ కళ్యాణ్‌కుమార్ మాట్లాడుతూ కార్తీక మాసం మహా విష్ణుకు ఎంతో ప్రీతి పాత్రమైందన్నారు. కార్తీక మాసం నెల రోజులు స్నానాలు ఆచరించి పూజలు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బోథ్ : సోనాల రామాలయంలో శుక్రవారం ఉదయం కార్తీక దీపం మహిళా భక్తులు ఘనంగా జరుపుకున్నారు. రామాలయ కమిటీ చైర్మన్ జీ.వి.రమణ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అంతకు ముందు వేద పండితుల సమోంలో ఆలయకమిటీ చైర్మన్ ధ్వజస్తంభం వద్ద పూజా కార్యక్రమాలను చేపట్టారు.





దీపాలు వెలిగిస్తున్న మహిళలు





తలమడుగు వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఫ్లెక్సీల వివాదానికి తెర

రాజకీయ నాయకులతో ఎస్సై సమావేశం

బోథ్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పలుచోట్ల ఫ్లెక్సీల విషయంలో ఒకరిపై ఒకరు ఫిర్యా దులు చేసుకోవడం స్థానిక పోలీస్ అధికారులకు తల నొప్పిగా మారింది. దీంతో స్థానిక పోలీసులు ఈ సమ స్యకు పరిష్కారం చేపట్టేలా నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే గురువారం ఎస్సై ప్రవీణ్ వివిధ రాజకీయ పక్షాల మండల కన్వీనర్, స్థానిక ఎంపీడీవో ఎంపీఈవోలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఒక రి ఫ్లెక్సీలపైన ఒకరు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం సరై న పద్ధతి కాదని వివరించారు. ఫ్లెక్సీకి మధ్యన కనీసం 20 మీటర్ల దూరం ఉండాలని సూచించారు. వాస్తవా నికి ఫ్లెక్సీల ఏర్పాటు అనేది ఆయా గ్రామ పంచా య తీల అనుమతితో ఏర్పాటు చేసుకోవాలని నిబం ధనలు ఉన్నాయని వారికి సూచించారు. పన్నులను పంచా యతీకి చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మరోవైపు ఆర్‌అండ్‌బీ స్థలంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకునే ముందు ఆర్‌అండ్‌బీ అధికారుల అనుమతితో పాటు జిల్లా కలెక్టర్ అనుమతి తీసు కోవా ల్సి ఉంటుందని విషయం వారికి వివరించారు. ఎస్సై సూచించిన పలు అంశాలను విన్న రాజకీయ పక్షాల వారు నిబంధనల ప్రకారం ఇక నుంచి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుం టామని పేర్కొనడం జరిగింది. ఎస్సై చొరవతో ఫ్లెక్సీ రాజకీయాలకు తెరదించినట్లు అయింది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● నియోజక వర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : ఇతర నాయకుల మాదిరిగా పైరవీల కోసం హైదరాబాద్ పోనని తాను ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్తానని ఆదిలాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కందిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సమక్షంలో ఆదిలాబాద్‌రూరల్ మండలం అంకాపూర్, అంకోలి గ్రామ పంచాయతీల పరిధిలోని కోలాంగూడ, కొత్తూరు, సొసైటీగూడ గ్రామస్థులు భారీసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మనుగడకు కార్యకర్తలే ఎంతో ముఖ్యమని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు గిమ్మసంతోష్, డేరాకృష్ణారెడ్డి, బండారి సతీష్, లోకప్రవీణ్‌రెడ్డి, రాంకుమార్, సంజయ్, నాగన్న, శంకరయ్య తదితరులున్నారు.

అభయారణ్యంలో పులి అలజడి....

(5వ పేజీ తరువాయి)

తప్పని సరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే నలుగురైదుగురు కలిసి పంట చేన్లలోకి వెళ్తున్నారు. ఉదయం 10గంటల నుంచి 4గంటల వరకే పనులు ముగించుకుని ఇంటికి తిరుగుముఖం పడుతున్నారు. రైతులు పంట చేన్లలోకి వెళ్లేటప్పుడు డప్పులు, పెంపుడు కుక్కలను తీసుకెళ్తున్నారు. పులి సంచరిస్తుందన్న వదంతులతో సాగుపనులకు కూలీలు ముందుకు రావడం లేదని రైతులు చెబుతున్నారు. అటవి సమీప ప్రాంతా రైతుల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. పులి కనిపిస్తే పరుగులు తీయకుండా కేకలు వేయాలని సూచిస్తున్నారు. ఒంటరిగా వెళ్లవద్దని గుంపులు గుంపులుగా పంట చేన్లలోకి వెళ్లి రావాలని చెబుతున్నారు.

తప్పులు లేకుండా సర్వే చేయాలి : ఎంపీడీవో

తాంసి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర కుటుంబ సర్వేను తప్పులు లేకుండా చేయాలని ఎంపీడీవో మోహన్‌రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మండలంలోని జామిడి, బండల నాగపూర్ గ్రావల్లో సర్వేచేస్తున్న సిబ్బందితో పలు విష యాలను అడిగి తెలుసుకున్నారు. ఎలా కుటుంబ సర్వే చేస్తున్నారో అడిగి వివరాలను తెలుసుకున్నారు. పూర్తిస్థాయి సమాచారాన్ని తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు.

బిర్సాముండాకు ఘననివాళి



ఉట్నూర్‌లో నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉట్నూర్, నవంబరు15(ఆంధ్రజ్యోతి) ఆదివాసీ గిరిజన వీరుడు బిర్సాముండా జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సాముండా చిత్రపటానికి నివాళులర్పించారు. స్వతంత్ర సమర యోధుడు భగ్వాన్ బిర్సాముండా జయంతిని పురస్కరించుకొని ఉట్నూర్ మండల కేంద్రంలో బీర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు టేకం హరిప్రసాద్, గిరిజ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్‌శేషారావు జిల్లా ఉపాధ్యక్షులు కోలిపాక రాజశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి బీర్సాముండా జయంతి సందర్భంగా రాష్ట్రీయ జనజాతి దివాస్ జరుపుకుని గౌరవించడం శుభపరిణామం అని అన్నారు. మండలంలోని లక్షెటిపేటలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ వీరుడు బీర్సాముండాజయంతిని ఘనంగా నిర్వహించారు. లక్షెటిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సమావేశమైన ఆదివాసీ సంఘం నాయ కులు స్వాతంత్ర సమరయోధుడు బీర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆదివాసీ 9 తెగల నాయకులు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామా రావ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు అర్క ఓమేష్, గిరిజన నాయ కులు సట్ల అశోక్, పేసా అధ్యక్షులు. అర్క.నారా యణ్, పేసా కార్యదర్శి పర్చకి ఆనంద్‌రావ్ పాల్గొన్నారు.

నేరడిగొండ : మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం స్వతంత్ర సమరయోధుడు, ఆదివాసీ ముద్దుబిడ్డ బిర్సాముండా జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పాఠశాల సిబ్బంది పూల మాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా పీ ఎస్ హెచ్‌ఎం రాథోడ్ ఉత్తమ్‌రావ్ మాట్లాడుతూ బీర్సా ముండా గొప్ప వీరుడని, 420 మంది సైన్యాన్ని పోగు చేసి విల్లులు బాణాలతో బ్రిటిష్ సైన్యంతో యుద్ధం చేసిన యుద్ద వీరుడు బీర్సాముండా అని, ఆయన స్ఫూర్తితో ఆదివాసీ సమాజం ఐక్యంగా ఉంటూ తమ హక్కులను తమ సంస్కృతిని కాపాడుకోవాలని తెలియ జేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ విప్లవ వీరుడు బిర్సాముండా

ఆదిలాబాద్ : ఆదివాసీలను ఐక్యం చేసి వారి సంక్షేమం కోసం పాటుపడిన విప్లవవీరుడు బిర్సాముండా చేసిన సేవలను ఆదివాసీ సమాజం ఎన్నడు మరిచి పోదంటూ కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీర్సా ముండా జయంతిని పురస్కరంచుకుని ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ వద్ద బీర్సాముండా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22ఏళ్ల వయస్సుల్లోనే బ్రిటిష్ పాలకులతో పోరాడి మిలినేరియన్ ఉద్యమానికి నాయకత్వం వహించిన యోధుడు బీర్సాముండా అన్నారు.

బోథ్ : బిర్సాముండా పోరాట పటిమ నేటి తరానికి అవసరమని ఆయన చేసిన పోరాటం ఆదర్శంగా తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంలంలోని సోనాల గ్రామంలో బీర్సా ముండా జయంతి వేడుకలు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, సొసైటీ కార్యదర్శులు బత్తుల రమేష్, అమృతరావు, బాశెట్టి రమేష్, ఇసురు పటేల్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

నార్నూరు : ఏజెన్సీ గిరిజన ప్రాంత నార్నూర్ గాదగూడ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు జరిగాయి. నార్నూర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి బిర్సాముండా జీవిత చరిత్ర అంశాలను ప్రధాన ఉపాధ్యాయుడు మిలింది దుర్గేశ్రీకాంత్ మోరే తెలియపరిచారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం : మంత్రి పొంగులేటి

భైంసా రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం భైంసా పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్ పటేల్ నివాసానికి చేరుకున్నారు. వివిధ గ్రామాలకు చెందిన 9 మంది బాధితులకు మంజూరైన రూ.8 లక్షల 34 వేల 825 సీఎంఆర్ చెక్కులను శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నారాయణ్ రావు పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడి నుంచి నేరుగా మాటేగాం గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశానికి హాజరై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు మీ సేవకులుగా పని చేస్తామని చెప్పారు. ఇంది రమ్మ రాజ్యంలో రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు అవకాశం ఇచ్చారని కొనియాడారు. రుణమాఫీ కాని రైతులకు డిసెంబరు లోపు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి రాలేదని ఇందిరమ్మ రాజ్యం ప్రతి పేదవాడికి, అర్హులుగా ఉన్న వారికి పథకాలు అందేలా చేస్తామని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి

ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు....

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం భైంసా పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్, మార్కెటింగ్, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిశీలించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అటవీ, ప్రభుత్వ భూముల సర్వేను చేపట్టి హద్దులను గుర్తించి, సంరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కుల గణన సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం

ఖానాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. శుక్రవారం తన నివాస గృహానికి వచ్చిన ఎన్యుమరేటర్లకు తమ కుటుంబం తాలూకు పూర్తి వివరాలను ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల గణన సర్వే ద్వారా అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ సమానంగా అందించడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని అవాంతరాలు ఎదురైనా కుల గణన సర్వేను నిర్వహించి తీరేందుకు కంకణ బద్ధులై ఉన్నారన్నారు. సర్వేకి వెళ్లిన ప్రతి ఎన్యుమరేటర్ ప్రజలకు సర్వే పట్ల ఏమైనా అపోహలు ఉంటే తొలగిపోయేలా స్పష్టమైన వివరాలు తెలియజేయాలన్నారు.



ఖానాపూర్‌లో కుల గణన సర్వేలో తన కుటుంబం వివరాలను ఎన్యుమరేటర్లకు తెలియజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

రాబోయే స్థానిక సంస్థల

ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి



పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సారంగాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిసెమ్మె రాజు అన్నారు. శుక్రవారం మండలంలో గల స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఆయన బీజేపీ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. పార్టీని బూత్ లెవల్ స్థాయిలో పటిష్టం చేయాలన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరిపే విలాస్, గంగారెడ్డి, శ్రావణ్, చెన్నా రాజేశ్వర్, సాహెబ్‌రావు, వీరయ్య, తిరుమలచారి, ఎల్లన్న, కర్ణసాగర్‌రెడ్డి, భూమారెడ్డిలతో పాటు నాయకులు ఉన్నారు.

ప్రైవేట్ టీచర్‌గా బోధించి ప్రభుత్వ గురువుగా కొలువు సాధించింది




ఆవుల ప్రవళికను సన్మానిస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తురాటి గ్రామానికి చెందిన ఆవుల పాపన్న - సరితల కూతురు ఆవుల ప్రవళిక ప్రభుత్వ కొలువు సాధించింది. నిరుపేద కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుంచి చదువులో కష్టపడి డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే వరకు ప్రైవేట్‌స్కూల్‌లో విద్యను బోధిస్తూ ఇటు చదువుతూ 2024 నోటిఫికేషన్‌లో ఉద్యోగం సాధించింది. చిన్ననాటి నుంచి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదివి నాలుగవ తరగతిలో గురుకుల సీటు సాధించి విద్యను మొత్తం ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగించింది. ఇటు చదువుతూ విద్యను అభ్యసిస్తూ కష్టపడి ఉద్యోగం సాధించింది. ఆవుల ప్రవళికను తురాటి పాఠశాల తరఫున పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్. లస్మన్న, రాములు, బి. సురేష్, బి. సతీష్‌కుమార్, సట్ల సురేష్, గంగాధర్, శ్రీనివాస్, రంజిత్‌లు సన్మానించారు.

టీఎన్జీవో స్టేట్ ప్రెసిడెంట్‌కు స్వాగతం పలికిన ఏఈవోలు

పెంబి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఇటిక్యాల్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తూ ఇటీవల తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన బి. రాజ్ కుమార్‌లను శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఘన స్వాగతం పలికారు.

ఇళ్లు మంజూరు చేయండి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న పెంచికల్‌పాడ్ మాజీ ఉప సర్పంచ్ కిష్టయ్య

కుంటాల, నవంబర్, 15 : (ఆంధ్రజ్యోతి) : గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి శుక్రవారం పెంచికల్‌పాడ్ మాజీ సర్పంచ్ కిష్టయ్య పలు డిమాండ్లతో కూడడిన వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంతో పాటు మండలంలో చాలా మంది నిరుపేదలు ఇండ్లలేని వారు ఉన్నారని తక్షణమే గృహాలు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం సమీపంలో మాటేగాం గ్రామంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈయన వెంట పలువురు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

నిర్మల్ పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : దివ్యనగర్ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల సందర్భంగా శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని డీఈ నాగరాజు తెలిపారు. అయ్యప్ప గుడి, దత్తాత్రేయ నగర్, ఏఎన్ రెడ్డి కాలనీ, శాస్త్రినగర్ ప్రాంతాల వాసులకు ఈ అంతరాయం ఉంటుందన్నారు.

317 జీవో బాధిత ఉద్యోగుల సమస్య పరిష్కరిస్తాం

రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షుడు జగదీశ్వర్

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో 317 జీవోతో నష్టపోయిన బాధితులను సొంత జిల్లాలకు రప్పించేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు టీఎన్జీవో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఎం. జగదీశ్వర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన నిర్మల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఇటీవల కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడిని ఖండించారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ఉద్యోగులపై దాడి చేయడం మంచి సాంప్రదాయం కాదన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పలు ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోల రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

టీఎన్‌జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఎం. జగదీశ్వర్‌ను శుక్రవారం సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఎంసీ లింగన్న, జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షుడు ప్రభాకర్ నిర్మల్ వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కే. రవింకుమార్, చందూలాల్, శ్రీవాత్సవ, హనుమంత్ రెడ్డి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖానాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన మోర్తాడ్ విజయకుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కడెం మండల నాయకులు శనిగారపు కమలాకర్, వేల్పుల రమేష్‌లు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. విజయ్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు తెలపడంతో ఆయన ఆదేశాల మేరకు హైద రాబాద్ వెళ్లి విజయ్‌కుమార్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసినట్లు కమలాకర్ పేర్కొన్నారు. వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. విజయ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫోకస్

నిధులు మంజూరైనా..

● తలమడుగు మండలం రత్నాపూర్ గ్రామంలో ప్రారంభం కాని రోడ్డు నిర్మాణ పనులు ● 108 అంబులెన్స్ సైతం వెళ్లలేని పరి(దు)స్థితి ● ఊరంతా కలిసి శ్రమదానంతో బాగు చేసుకున్న ఆదివాసీ గిరిజనులు ● రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోతే.. వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామంటున్న గ్రామస్థులు

తలమడుగు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రత్నాపూర్ గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా అప్పటి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు 2022 సంవత్సరంలో ఏప్రిల్ 2న రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కాని కేవలం భూమి పూజకే పరిమితమయ్యాయి. అయితే, బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి రోడ్డు నిర్మాణ పనులను అధికారులు మర్చిపోవడంతో ఆదివాసీ గిరిజనులకు ఇబ్బందులు తప్పడం లేదు. 'దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించినట్లు' ప్రభుత్వం కోట్లాది రూపాయలను రోడ్ల నిర్మాణం కోసం మంజూరు చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో మారుమూల గిరిజన గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యానికి నోచుకోవడం లేదంటున్నారు. దీంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీ గిరిజనుల సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం గిరిజనులు పండించిన పంటలను విక్రయించేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లి ఎందుకు సరైన రోడ్డు లేకపోవడంతో రత్నాపూర్ గ్రామస్తులతో కలిసి శ్రమదానంతో రోడ్డును బాగు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా.. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డు నిర్మాణ పనులు సాగడం లేదన్నారు. దీంతో ఎవరికైనా అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్దామంటే అంబులెన్స్ కూడా గ్రామానికి రావడం లేదన్నారు. ఎడ్ల బండిపైనే ఆసుపత్రులకు వెళ్లవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్నో సార్లు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చేసేదేమి లేక గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకుని శ్రమదానంతో రోడ్డు బాగు చేసుకున్నామన్నారు. ఇక నేను అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదివాసీ గిరిజనులు, రత్నాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.


శ్రమదానంతో రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్న స్థానిక ఆదివాసీ గిరిజనులు




రత్నాపూర్ గ్రామానికి 108 అంబులెన్స్ కూడా వెళ్లలేకుండా అధ్వానంగా ఉన్న రోడ్డు ఇలా..

అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదు

: ఆత్రం అశోక్, గ్రామస్థుడు, రత్నాపూర్



గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అనారోగ్యం వస్తే ఆసుపత్రికి వెళ్లి ఎందుకు గ్రామానికి 108 అంబులెన్స్ కూడా రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.

పండించిన పంటలను విక్రయించుకోలేకపోతున్నాం

: సీతారాం, రైతు, రత్నాపూర్ గ్రామం



రోడ్డు సక్రమంగా లేకపోవడంతో పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయించలేకపోతున్నాం. రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా లాభం లేకుండా పోయింది. రెండు సంవత్సరాల నుంచి రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాం.

ఆంధ్రజ్యోతి పరిశీలన


గుంజల పాఠశాలలో ఆధార్ కార్డు లేని విద్యార్థులు

ఆధార్ కార్డు లేక అవస్థలు

● చదువులు, సంక్షేమ పథకాలకు దూరమవుతున్న ఆదివాసీ కొలాం గిరిజనులు
● గుంజల గ్రామంలో ఆధార్‌కు నోచుకోని 35 మంది విద్యార్థులతో పాటు మరికొంత మంది కొలాం గిరిజనులు

భీంపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ప్రతీ వ్యక్తికి ఆధార్ కార్డే ఆధారం. చదువు మొదలుకొని ప్రతి పనికి ఆధారే ముఖ్యం. ఆధార్ కార్డు లేకుండా ఏ పని కూడా జరగదు అలాంటిది. ఆ గ్రామంలో సుమారు 35మంది పాఠశాల విద్యార్థులకు ఆధార్ కార్డు లేదు. వీరితో పాటు గ్రామంలో కూడా కొందరికి ఆధార్ కార్డులు లేవు. విద్యార్థులు అయితే విద్యను అభ్యసిస్తున్నారు. కానీ ఎంతో ప్రమాణీకమైన ఆధార్ కార్డు లేకపోవడంతో విచారకరం. వివరాల్లోకి వెళితే.. మండలంలోని గుంజల గ్రామం. ఈ గ్రామంలో ఆదివాసీ కొలం గిరిజనులు ఉన్నారు. అయితే ఈ కొలం గిరిజనుల పిల్లలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. కానీ 35 మంది విద్యార్థులు ఒకటి నుంచి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న వీరికి ఇప్పటి వరకు ఆధార్ కార్డు లేకపోవడం గమనార్హం. ఈ విద్యార్థులు జన్మించింది ఇండ్లలోని కాబట్టి వారికి ఎక్కడ కూడా ఆధార్ కార్డు లభ్యం కావడం లేదు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆధార్ కార్డు ఇచ్చేలా కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరతున్నారు.

● అయినా.. ఆగ్రామంపై కన్నెత్తి చూడని అధికారులు

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీ కొలం గిరిజన గ్రామంపై ఐటీడీఏ అధికారులు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కులం గిరిజనుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంద శాతం సబ్సిడీపై వారికి రుణాలను అందిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గుంజల గిరిజన గ్రామాల కులం గిరిజనులకు ఈ ఒక్క పథకం కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కులం గిరిజనుల కోసం ప్రభుత్వం ఐటీడీఏను ఏర్పాటు చేసిందని, ఇప్పటి వరకు వారికి తెలియకపోవడం విడ్డూరం. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రాకపోవడంతో అడవిలో దొరికే అడవి ఉత్పత్తులను అమ్ముకొని జీవిస్తున్నామన్నారు. వారికి పుట్టిన పిల్లలకు కూడా పథకాలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొలాం గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, ఐటీడీఏ ద్వారా అందిస్తున్న పథకాలను వర్తింపజేయాలని వారు కోరుతున్నారు.

పత్తిని ఆశిస్తున్న గులాబీ పురుగు

తాంసి రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): అసలే ఈ యేడు పత్తి పంట ఆశించిన స్థాయిలో లేదు. పత్తి పంట చివరి దశకు చేరుకుంటున్న సమయంలో గులాబీ రంగు పురుగు ప్రభావం ప్రారంభమైంది. నీళ్లు పెట్టి పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్న రైతులకు దీంతో తీవ్ర నష్టం వాటిల్లనుంది. తాంసి గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంటను గులాబీ రంగు పురుగు వ్యాపించిందని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఎకరానికి మూడు నుంచి ఐదు గంటల దిగుబడి కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివారణకు ఎలాంటి మందులను పిచికారి చేయాలో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు తెలుపాలని రైతులు కోరుతున్నారు.


గులాబీ పురుగు సోకిన పంటను పరిశీలిస్తున్న రైతులు

మార్కెట్ పదవులు ఇంకెప్పుడు?

● ఆదిలాబాద్ మార్కెట్ ఛైర్మన్ నియామకంపై తీవ్ర జాప్యం ● పాలకవర్గం లేక రైతు సమస్యలపై పట్టింపు కరువు ● ప్రభుత్వ నిర్ణయం కోసం ఆశావహ నేతల ఎదురుచూపులు

ఆదిలాబాద్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరున్న ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ పాలక వర్గ నియామకం పై ప్రభుత్వం జాప్యం చేయడం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పత్తిపంట కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో నిత్యం రైతులతో మార్కెట్ యార్డు పరిసర ప్రాంతాలు సందడి సందడిగా మారుతున్నాయి. నిత్యం ఏదోఒక రకమైన సమస్యతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. రైతు సమస్యలను పరిష్కరించి మద్దతు ధర దక్కే విధంగా చర్యలు తీసుకోవాల్సిన పాలక వర్గమే లేకపోవడంతో పత్తి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే బోథ్, జైనథ్ మార్కెట్ కమిటీల పాలక వర్గాలను నియమించారు. ఆదిలాబాద్, ఇచ్చోడ పాలక వర్గాలను ప్రకటించక పోవడంతో అన్నదాతలకు భరోసా కల్పించే వారే కరువవుతున్నారు. కొంత మంది అధికారులు వ్యాపారులతో కుమ్మకు కావడంతో మద్దతు ధర దక్కడమే గగనంగా మారిందంటున్నారు.ఇప్పటికే మార్కెట్ కమిటీ ఛైర్మన్ నియామకాన్ని చేపట్టాలంటూ ఆదిలాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వానికి మొదట కోరెడ్డికిషన్ పేరును ఖరారు చేస్తూ ప్రతిపాదనలు పంపించారు. కాని కొందరు పార్టీ నేతలు ఆయనకు పదవి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. గత యేడాది క్రితమే పార్టీలో చేరిన వారికి పదవులు ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నియామకం అర్ధాంతరంగానే నిలిచి పోయింది.

పదవుల పందేరం!!



ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయం



పేరు మార్చినా.. లక్కు కలిసొచ్చేనా?

కోరెడ్డి కిషన్‌కు పార్టీలో సీనియార్టీ లేదంటూ అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అధిష్టానం ఆయన పేరును పక్కన పెట్టింది. దీంతో మళ్లీ పేరు మార్చి జైనథ్ మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మునిగెల విఠల్ పేరును ఖరారు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయిన లక్కు కలిసి వస్తుందో లేదోనన్న టాక్ వినిపిస్తుంది. పాలకవర్గ ప్రకటన పై ఆలస్యం కావడం పై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే మండలం నుంచి ఇద్దరు నేతలకు మార్కెట్ ఛైర్మన్ పదవులు ఇవ్వడం సరైంది కాదన్న అభిప్రాయాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. దీంతో మళ్లీ మార్కెట్ ఛైర్మన్ పదవి నియామకానికి అడ్డంకులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తుంది. పార్టీ నేతలు, ప్రభుత్వ ఉద్దేశ్యం ఎలా ఉన్నా పాలక వర్గం లేక పోవడంతో మార్కెట్‌పాలన గాడి తప్పుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 8 మార్కెట్ కమిటీలకు పాలక వర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రకటన పై ఆశావాహ నేతలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఏజెన్సీలో ఇష్టారాజ్యంగా వడ్డీ దందా!

● అమాయక గిరిజనులు, చిరు వ్యాపారుల అవసరాలే ఆసరాగా వసూళ్ల పర్వం ● డెయిలీ, వీక్లీ, మంత్లీ అంటూ వసూళ్లకు ఎగబడుతున్న వడ్డీ వ్యాపారులు ● పట్టించుకోని అధికారులు


సిరికొండ, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సామాన్య ప్రజలు, చిరు వ్యాపారుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొంతమంది వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ దందా కొనసాగిస్తున్నారు. వడ్డీ మీద చక్రవడ్డీ, బారువడ్డి వేస్తూ పేద ప్రజల రక్తం పీలుస్తున్నారు. ఇచ్చోడ, ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు దళారులు మండలంలో వడ్డీ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో తమకున్న పరిచయాలతో వడ్డీ వ్యాపారాన్ని విస్తరింపచేసుకుంటున్నారు. సిరికొండ మండల కేంద్రంతోపాటు పలు ఆదివాసీ గిరిజన గ్రామాల్లో వడ్డీ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అసలు వడ్డీ వ్యాపారం నిర్వహించాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతితోపాటు పన్ను రూపంలో ప్రభుత్వానికి కొంత సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి నియమ నిబంధనలు లేకుండానే లక్షల రూపాయల్లో దందా చేస్తూ దండుకుంటున్నారు. ఇదంతా అధికారుల కళ్లముందే జరుగుతున్నా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

అమాయక గిరిజనులే టార్గెట్

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులే గాకుండా, మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు కూడా అమాయక గిరిజనుల అవసరాలను ఆసరాగా చేసుకుని తమ వడ్డీ దందాను కొనసాగిస్తున్నారు. ఈ వ్యాపారంలో అధిక లాభాలు ఉండడంతో...వడ్డీ వ్యాపారులకు అడ్డు చెప్పేవారు ఎవరు లేకపోవడంతో తమ ఇష్టారాజ్యంగా చిరువ్యాపారులు, గిరిజనుల నుండి ఐదు నుంచి పది శాతం వరకు అధిక వడ్డీని వసూలు చేస్తూ తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వడ్డీ వ్యాపారులు రోజువారీ, వారం వారం, నెల నెల అంటూ అమాయక గిరిజన ప్రజల నుంచి, చిరువ్యాపారుల నుండి వసూలుకు ఎగబడుతున్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వడ్డీ వ్యాపారులు తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో ప్రజలకు ఇచ్చిన వడ్డీ పుస్తకాల్లో వడ్డీ డబ్బులు తీసుకున్న వివరాలు నమోదు చేస్తూ బహిరంగంగానే వసూళ్ళు చేస్తున్నా...అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేద, సామాన్య ప్రజల, చిరు వ్యాపారుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు నడిపే వారి ఆగడాలను తట్టుకోలేక చిరువ్యాపారులు, అమాయక గిరిజనులు రోడ్డున పడాల్సిన పరిస్థితులు కూడా నెలకొన్నాయి. ఇంత బహిరంగంగా ఎలాంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తూ అమాయక ప్రజలను, చిరువ్యాపారులను దోచుకుంటున్న ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



చిరు వ్యాపారి వడ్డీ వసూలుకు ఇచ్చిన కార్డు





తడబడి

సారంగాపూర్ మండల కేంద్రంలో
అదనపు గదుల నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉన్న ఉన్న దృశ్యం

- జిల్లాలోని పాఠశాలలను వెంటాడుతున్న నిధుల కొరత
- విద్యార్థులకు ఇప్పటికి అందని కనీస సౌకర్యాలు
- విఫలమైన మన ఊరు - మన బడి పథకం
- అదేబాటలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం

నిర్మల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మారినా సర్కారు పాఠశాలలను నిర్లక్ష్యం వెంటాడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నప్పటికీ ఆ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మాత్రం కల్పించకుండా ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శిస్తోంది. కనీస సౌకర్యాలు అందుబాటులో లేక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇప్పటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పటి బీఆర్‌ఎస్ సర్కారు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి కార్పొరేట్ తరహా విద్యను అందిస్తామంటూ హామీలిచ్చింది. ఆ హామీలకు అనుగుణంగా మనఊరు - మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి భారీగా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఆ పథకాన్ని పక్కన పెట్టి కొత్తగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకాన్ని తెరపైకి తెచ్చింది. ఈ పథకాల కింద పాఠశాలల్లో అదనపు గదులు, శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను తొలగించి నూతన భవనాలు నిర్మించడం, అలాగే తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించడం, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే మొదట్లో కొంత మేరకు నిధులు విడుదల చేసినప్పటికీ మంజూరుకు అనుగుణంగా మాత్రం పూర్తిస్థాయిలో నిధులను విడుదల చేయకపోవడం ఆ పథకానికి శాపంగా మారింది. అయితే మనఊరు - మనబడి పథకం కింద చేపట్టే పనులను పలు ఇంజనీరింగ్ శాఖలకు కేటాయించింది. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖతో పాటు మున్సిపాలిటీలకు కూడా పనులను కేటాయించింది. దీంతో పాటు టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ (తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)కు కూడా పనులను కేటాయించారు. అయితే కొన్ని కొన్ని మండలాలను శాఖగా మార్చి విభజించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో మొదట 50 పనులను కేటాయించారు. ఇందులో భాగంగానే పనులు కూడా కొంత మేరకు కొనసాగాయి. అయితే పనులు చేపట్టిన వారికి నిధుల కొరత కారణంగా బిల్లులు చెల్లించకపోవడంతో ఈ శాఖ పరిధిలో చేపట్టిన పనులన్నీ అర్థాంతరంగా నిలిచిపోయాయి. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి రూ.10 కోట్లను చెల్లించాల్సి ఉంది. అలాగే ఆర్ అండ్ బి శాఖ పరిధిలో రూ.2కోట్లతో 20 పనులను చేపట్టారు. నిదులు విడుదల చేయకపోవడంతో ఆ పనులను చేపట్టిన వారంతా వాటిని అర్థాంతరంగా నిలిపివేసి చేతులేత్తేశారు. అలాగే నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో కూడా దాదాపు రూ. 10 కోట్ల విలువైన పనులను చేపట్టినప్పటికీ ఇప్పటి వరకు నయాపైసా కూడా విడుదల కాలేదు. దీంతో జిల్లాలోని చాలా పాఠశాలల్లో నిర్మించిన పనులన్నీ అర్థాంతరంగా ఆగిపోయి శిథిలంగా కనిపిస్తున్నాయి.

టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ ద్వారా..

టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ ద్వారా జిల్లాలోని ముథోల్, భైంసా, కుభీర్ మండలాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. ముథోల్, భైంసా మండలాల్లో మొత్తం 38 పనులకు గాను రూ.16 కోట్లను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మన ఊరు - మన బడి పథకం కింద మంజూరు చేసింది. మొదటి నుంచి నిధుల విడుదలపై అనుమానాలు ఉండడంతో ఈ పనులు చేసేందుకు ఎవరు ముందుకు రాలేదు. అయితే సంబంధిత అధికారులు ఒప్పించి దాదాపు రూ.8 కోట్ల విలువైన పనులను చేపట్టారు. ఇందులో నుంచి కేవలం రూ.6 కోట్ల నిధులు మాత్రమే విడుదలైనప్పటికీ ఇంకా రూ.2కోట్ల రూపాయలు విడుదలకావాల్సి ఉంది. ఈ నిధుల కోసం పనులు చేపట్టిన వారు ఆఫీసుల చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్నారు. అలాగే కుభీర్ మండలంలో మొత్తం 24 పనులను చేపట్టారు. ఈ పనులకు సంబంధించి రూ.1.23 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

పథకం మారిన ఫలితం శూన్యమే

కాగా మన ఊరు - మన బడి పథకాన్ని పక్కన పెట్టిన సర్కారు అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట కొత్త పథకాన్ని తెరపైకి తెచ్చినప్పటికి ఆశించిన ఫలితం మాత్రం కనిపించడం లేదంటున్నారు. గతంలో మన ఊరు - మన బడి పథకాన్ని వెంటాడినట్లే నిధుల కొరత అమ్మ ఆదర్శ పాఠశాలలను సైతం వెంటాడుతోందని అంటున్నారు. పథకం మారిన ఫలితం మాత్రం పెద్దగా కనిపించడం లేదు. ఇప్పటికి చాలా పాఠశాలల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి ఆశించిన మేరకు నిదులను విడుదల చేయాలని ఆ నిధులతో నిలిచిపోయిన పనులన్నింటిని పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.



దిలావర్‌పూర్ మండలం గుండంపెల్లిలో
అసంపూర్తిగా ఉన్న హైస్కూల్ డైనింగ్‌హాల్



మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో
అసంపూర్తిగా ఉన్న మన బడి - మన ఊరు పాఠశాల

గోదారమ్మకు మహా హారతి



బాసరలో గోదావరినదికి మహాహారతి ఇస్తున్న ఆలయ పండితులు

బాసర, నవంబర్, 15 : (ఆంధ్రజ్యోతి) : బాసర వద్ద గోదావరి నదీ తీరం శుక్రవారం వేద పండితుల మంత్రోశ్చరణాలతో మార్మోగింది. కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బాసర సరస్వతి దేవస్థానం ఆధ్వర్యంలో విశేష హారతి పూజ కన్నులపండువగా నిర్వహించారు. గోదారమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించి వివిధ హారతులతో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య పండితులు హారతినిచ్చారు. దాదాపు రెండు గంటల పాటు దేవస్థాన పండితులు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరయ్యారు.



గోదావరి తీరంలో కార్తీకపూజలు

సోన్ గోదావరిలో భక్తుల కార్తీకపూజలు



గోదావరిలో గంగాస్నానం చేస్తున్న భక్తులు

సోన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీకపౌర్ణమి సందర్భంగా శుక్రవారం సోన్ గోదావరి నదిలో భక్తులు గంగాస్నానం ఆచరించి, గోదావరి తల్లికి దీపారాధన చేశారు. జిల్లా నుంచి కాకుండా నిజామాబాద్, హైదరాబాద్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద మొత్తంలో తరలివచ్చి గంగాస్నానాలు ఆచరించడంతో గోదావరి నది తీరాన సందడి వాతావరణం నెలకొంది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు గంగాస్నానం ఆచరించడంతో పాటు దీపారాధన చేస్తారు.

రథాల గుడిలో కార్తీకపౌర్ణమి పూజలు

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్మల్ పట్టణం రథాల గుడి బ్రహ్మపురిలో శుక్రవారం ప్రత్యేకపూజా కార్య క్రమాలు నిర్వహించారు. అన్నపూర్ణ విశాలాక్షి సహిత విశ్వేశ్వరాలయం, రాజ రాజేశ్వరాలయం, దక్షిణామూర్తి, రాదాసహిత వేణుగోపాలస్వామి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవం, జ్వాలా తోరణం కార్యక్రమాలు నిర్వహించారు. గాడిచెర్ల నాగేశ్వర సిద్ధాంతి, గుడి రాజేశ్వర శర్మ, అమర్నాథ్ శర్మల నేతృత్వంలో జరిగిన కార్తీక పౌర్ణమి ఉత్సవంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ గావించారు.

ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

ముథోల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఉదయం వేకువజామున నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని ఆలయాలలో దీపాలు వెలిగించి ఆలయంలో హారతులు అర్పించారు. పురోహితులకు ఉసిరి దీపాలను, బియ్యాన్ని కానుకగా మహిళలు ఇచ్చారు. తమకు ఇష్టమైన కార్తీక పౌర్ణమి రోజున మహిళలు ఎంతో ఇష్టంగా తమకు ఇష్టమైన దేవుళ్లను భక్తి శ్రద్ధలతో పూజించారు. 365 ఒత్తులను వెలిగించారు. తులసి మాతకు ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా ముగిసిన కాకడ హారతి



కాకడ హారతిలో పాల్గొన్న మహిళలు

కుభీర్, నవంబరు (ఆంధ్రజ్యోతి) 15 : మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో శనివారం కాకడ హారతి ఘనంగా ముగిసింది. అక్టోబరు 18న పాల పౌర్ణమిని పురస్కరించుకొని ప్రారంభమైన కాకడ హారతి స్వామి వారి ఆలయంలో నెల రోజుల పాటు ప్రతి రోజు వేకువ జామున 5.30 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వాసులతో పాటు ఇతర గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు పెద్దఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రూప్- 3 పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు : ఎస్పీ

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17, 18న కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. జిరాక్స్ కేంద్రాలు ఇతర దుకాణాలు మూసి ఉంచాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 200ల మంది పోలీసు అధికారులను నియమించామని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులేవైనా ఉంటే పోలీసు అధికారులకు తెలియజేయాలని, 100 నెంబర్‌కు డయల్ చేయాలని ప్రశాంతంగా పరీక్ష రాయాలన్నారు.

ఆయుత చండీ యాగానికి హాజరైన డీఎస్పీ



ఆయుత చండీ యాగం ప్రాంగణంలో శివపూజలు

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లో నిర్వహిస్తున్న శ్రీవైష్ణవ ఆయుత చండీ యాగానికి శుక్రవారం ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట పారిశ్రామిక వేత్త మురళీధర్‌రెడ్డి, కొరిపెల్లి దేవేందర్ రెడ్డి యాగ క్రతువులో పాల్గొని పూజలు చేశారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే

నర్సాపూర్(జి), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొనసాగుతున్నట్లు ఎంపీడీవో తిరుపతి రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 43 శాతం సర్వే పూర్తయినట్లు తెలిపారు. ఒక వారంలో సర్వే పూర్తి అవుతుందని తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సహకరించాలని తెలిపారు.

గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాల అమలు

● కలెక్టర్ అభిలాష అభినవ్



మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్



గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేస్తున్న బాలికలు

నిర్మల్ అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బీహార్ నుండి దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశంలోని జిల్లాల వారీగా గిరిజనులను ఉద్దేశించి మాట్లాడిన సందేశాన్ని దృశ్యమాలిక ద్వారా అధికారులు, గిరిజన ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం కింద జిల్లాలో మొదటి దశగా ఎంపికైన 33 ఆవాసాలను అభివృద్ధి పరిచే దిశగా అధికారులు ప్రాధాన్యతపరంగా పనులు చేపట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి, తాగునీరు, రహదారులు, అటవీ హక్కు చట్టం, విద్యుత్, వైద్య సౌకర్యంతో పాటు నాణ్యమైన విద్యను అందిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకాలను అమలు పరిచేందుకు బ్లాకులు, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి చందన పథకం లక్ష్యాలు, అమలు తీరును వివరించారు. అంతకుముందు గిరిజన సాంప్రదాయ బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, వివిధ గ్రామాల గిరిజన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్- 3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో ఈ నెల 17, 18న గ్రూప్- 3 పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరీక్ష నిర్వహణపై సిబ్బందికి కలెక్టర్ సమావేశంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులను కేంద్రంలోకి క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలన్నారు. గుర్తింపు కార్డులోని ఫోటోతో వివరాలు సరిచూసి కేంద్రంలోకి పంపాలన్నారు. అభ్యర్థులకు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష సమయంలో అభ్యర్థులకు అనారోగ్య సమస్యలు ఎదురైతే ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రశ్నా పత్రాలు తరలింపు పటిష్ఠ భద్రత కల్పించాలన్నారు. జిల్లాలో 24 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని 8,124 అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలన్నారు. 24 మంది ముఖ్య పర్యవేక్షకులు, 26 పరిశీలకులు, 24 శాఖాధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు, 338 మంది ఇన్విజిలేటర్లను, 63 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించినట్టు చెప్పారు. కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని, సమీపంలో 144 సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాలు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, కోఆర్డినేటర్ గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంబి తండా
అటవీ ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలు



పెద్దపులి పాదముద్రలు గుర్తిస్తున్న అధికారులు



పెద్ద పులిఅడుగు ముద్ర

పెంబి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెంబి తండా గ్రామ శివారు అటవీ ప్రాంతంలో శుక్రవారం అటవీ శాఖ అధికారులు ఎస్సై సాయి కుమార్‌తో కలిసి అటవీ ప్రాంతంలో పెద్దపులి పాద ముద్రలను గుర్తించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ... పెంబి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కుమార్, డీఆర్‌వో ప్రతాప్ నాయక్, ఫారెస్ట్ సిబ్బంది, పోలీసుసిబ్బంది ఉన్నారు.

భూగర్భ జలాలను సంరక్షించాలి

జలశక్తి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత



మాట్లాడుతున్న జలశక్తి మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత

సోన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత తెలిపారు. నారీ శక్తిసే జల్ శక్తి కార్యక్రమంలో భాగంగా గురు, శుక్రవారాలు జిల్లాల్లో వివిధ గ్రామాల్లో సాంకేతిక అధికారి సుశాంత్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. భూగర్భ జలాల సంరక్షణకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. గురువారం సోన్ మండలంలోని వివిధ గ్రామాల్లో నీటి సంరక్షణకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. శుక్రవారం లక్ష్మణచాంద మండలం చామన్‌పల్లి, పొట్టపల్లి గ్రామాల్లో పర్యటించి నీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులు పరిశీలించారు. నీటి సంరక్షణకు చేపట్టిన చర్యలను ప్రశంసించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో జిల్లా మెరుగైన స్థానంలో ఉండడం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సందర్శించి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో ప్రత్యేకమైన కొయ్య బొమ్మల తయారీ కేంద్రాన్ని సందర్శించి హస్తకళలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, మహిళా సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల్ రాక

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఎ ఫహీమ్ శనివారం జిల్లాకు రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరి రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర యావత్మాల్ జిల్లా నుంచి ఆదిలాబాద్ మీదుగా మధ్యాహ్నం రెండు గంటలకు నిర్మల్ చేరుకుంటారన్నారు. సోఫీ నగర్, ద్యాగవాడ అంగన్‌వాడీ కేంద్రాలు ఆయన సందర్శిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

ప్రమాదవశాత్తు ఒకరి మృతి



నర్సింలు మృతదేహం

కుంటాల, నవంబర్, 15 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని లింబా (కే) గ్రామానికి చెందిన నర్సింలు (20) అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై భాస్కరాచారి తెలిపారు. పోలీసులు, కుటుంబీకుల కథనం మేరకు నర్సింలు ట్రాక్టర్‌లో బండరాళ్లు నింపేందుకు వెళ్లారు. అయితే ట్రాక్టర్‌లో బండరాళ్లు వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వెనుకకు పడడంతో గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే అతనిని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని భార్య గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

నేడు పలు గ్రామాలకు
విద్యుత్ సరఫరా నిలిపివేత

ఖానాపూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సత్తనపల్లి, పాత ఎల్లాపూర్, బీర్నంది సబ్‌స్టేషన్‌లలో శనివారం మరమ్మతులు నిర్వహించనున్న కారణంగా మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఖానాపూర్ రాంసింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని బీర్నంది, సత్తనపల్లి, పాత ఎల్లాపూర్, గోసం పల్లె, ఇప్పమాడ, తర్లపాడ్, అడవి సారంగాపూర్, సోమర్‌పేట్, అల్లంపల్లి, ఎర్వచింతల్, రంగాపేట్, బాబాపూర్(కే), గోడల్‌పంపు, దిలావర్‌పూర్ గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

హైమాస్ లైట్ ఏర్పాటుకు వినతి

నిర్మల్ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం మౌలానా ఆజాద్ చౌక్‌లో హైమాస్ లైట్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం కలాం ఎడ్యుకేషన్ సొసైటీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్డు డివైడర్ పనుల కారణంగా గతంలో ఉన్న స్తంభాన్ని తొలగించారని తెలిపారు. ఆ ప్రాంతంలో రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, రాత్రి పూట ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం చర్య తీసుకోవాలన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్, కౌన్సిలర్ అబ్దుల్ మతిన్, ఎంఎ ఖదీర్, ఇంతియాజ్, ఇస్మాయిల్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.